విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి: అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకల ముగింపుఘనంగానిర్వహించాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం నెల్లూరు నగరంలోని రామకోటయ్య భవన్లో నెల్లూరు నగర సమితి ఆధ్వర్యంలో నెల్లూరులోని రామకోటయ్య భవన్ వద్ద సిపిఐ పతాకాన్ని ఎగురవేయడం అనంతరం సభ నిర్వహించబడుతుంది కావున నెల్లూరు నగరంలోని సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అరిగిన సాయి పిలుపునిచ్చారు అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ జెండాలను శాఖ ప్రతి శాఖలో ఎగురవేసి పార్టీ యొక్క చరిత్రను ఆ ప్రాంతంలో వివరిస్తూ శతజయంతి వేడుకలు ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యదర్శి శాఖ కార్యదర్శి, శాఖ సభ్యులు మీ మీ ప్రాంతాలలో పెద్ద ఎత్తున జెండాలు ఎగురవేసి పార్టీ యొక్క విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలి ఈ జనవరి 18వ తేదీ ఖమ్మంలో జరగనున్న శతజయంతి వేడుకల ముగింపు సభలో భారీ ఎత్తున పాల్గొనేందుకు సంసిద్ధులు కావాలని అరిగెల సాయి అన్నారు.

108 కోట్లతో సర్వేపల్లిలో ఆర్డీఎస్ఎస్ పనులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథిగ ృహంలో ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి ఈఈ, డీఈ, ఏడీ, ఏఈలతో ఎంఎల్ఏసోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందరర్గా ఆయన మాట్లాడుతూ63 ఫీడర్ల పరిధిలో రూ.108 కోట్లతో పనులు చేపట్టినట్లునిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన చేశారు. 11 ఫీడర్ల పరిధిలోపనులుపూర్తయినట్లు, 19 ఫీడర్ల పరిధిలో పనులు ప్రారంభం కాలేదని, మిగిలిన ఫీడర్ల పరిధిలో వివిధ దశల్లో పనులు జరుగుతున్నట్లు అధికారులు ఆయనకు వెల్లడి చారు. అదనపు సిబ్బందిని సమీకరించుకుని నిర్దేశిత సమయంలో పనులన్నీ పూర్తి చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. స్పష్టం చేశారు.

17వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

సంఘీభావం తెలిపిన సోమశిల ప్రాజెక్టు చైర్మన్.

విశాలాంధ్ర-కలువాయి : నెల్లూరు జిల్లా కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడాలని నిరసిస్తూ జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో 17 వ రోజు స్థానిక ఫోటోగ్రాఫర్లు దీక్షలో పాల్గొన్నారు, ఈ దీక్షకు సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలువాయి మండలం తిరుపతిలో కలపడం వల్ల రానున్న కాలంలో నీటి తగాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా సంస్థల నుండి కండలేరు దక్షిణ కాలువ కలవకుండా ప్రవహించడం అక్కడి నుండి నెల్లూరు జిల్లాలోని అనేక గ్రామాలకు నీరు వెళ్తుందని కలవాయిని తిరుపతి కలవడం వల్ల రానున్న రోజుల్లో అనేక సమస్యలు తలుతుతాయని దీనిపై ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అలాగే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం కి తెలియజేయాలని కోరినట్లు తెలిపారు. దీనిపై తొందర్లోనే మంచి నిర్ణయం వస్తుంది ఆయన తెలిపారు.

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలప కుండా నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలని రాపూరుమండల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా 6 వ రోజు గురువారం రాపూరు జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్నా రు ఈ సందర్భంగా స్థానిక సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ గతంలో రాపూరు నియేజక వర్గం వుండిందని నియేజక వర్గంను తొలగించి నప్పటినుండి ఉట్టి కి స్వర్గానికి మధ్య లో నిలబెట్టినట్టు అయిందని జిల్లా వేరు నియేజక వర్గం వేరు కావడంతో రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలు దిక్కు తోచని పరిస్థితిలో వున్నాయని,తల్లి లాంటి నెల్లూరు జిల్లా నుండి బిడ్డ లైన రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలు వేరు చెయడం దురదృష్ట కరమని మూడు మండ లాలను నెల్లూరు జిల్లా లోనె కోన సాగించాలని.జేఏసి అద్వార్యంలో ఈనెల 1వ తేది నుండి నిరసనలు, ఈ నెల 20 వ తేది నుండి జరుగు తున్న రిలే నిరాహారదీక్షలు గురు వారం రాపూరు మండల మిడియా కుటుంబం జేఏసికి సంఘీభావం తెలుపుతు దీక్షలో పాల్గోనడం జరిగింది. స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు,పోలీసులు, పొదుపు సంఘాలు, విశ్రాంతి ఉపాధ్యాయులు సంగీభావం తెలియజేసారు.ఈ దీక్షలో మండలంలోని ప్రింట్ మీడియా, ఎలెక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే... అద్భుతమైన అవకాశాలు

జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పాండురంగారావు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సీనియర్ షూటింగ్ బాల్ పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల కవాతు అనంతరం క్రీడాకారుల నృత్యాలు అతిథుల ప్రసంగాలతో అత్యంత వైభవంగా పోటీలు ప్రారంభమయ్యాయి.18 జిల్లాల నుంచి హాజరైన షూటింగ్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పాండురంగారావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ క్రీడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజు రోజుకి ఎంతో అభివృద్ధి చెందుతుందని క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులని , క్రీడా ప్రేమికులను అభినందించాల్సిన విషయం అని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్ బాబు , ప్రిన్సిపల్ టి.వి. రావు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తామని తమ కళాశాలలో ఇప్పుడు ఈ పోటీలు నిర్వహించాలన్న తాము ముందుంటామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడాల వలన ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు మాట్లాడుతూ అత్యంత క్రీడా ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర జట్టుగా ఎంపిక చేసి మహారాష్ట్రలో జనవరి నెలలో జరగబోయే 44వ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్ , జయరావు , నాగరాజు, విజయ్ కుమార్, నరేష్ బాబు, వేణుగోపాల్, గణేష్, పోటీల నిర్వాహకుడు మురళి టెక్నికల్ డిపార్ట్మెంట్ హరి పాల్గొన్నారు.

ఎన్ వి శేషయ్యకు చైర్పర్సన్ దంపతులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని టిడిపి సీనియర్ నాయకులు ఎం. వి .శేషయ్య తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కేక్ ని కట్ చేయించి,శుభాకాంక్షలు తెలియజేసిన, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి దంపతులు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకులు ఎం.వి. శేషయ్య కి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం జరిగిందని,అందుకు మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చిలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- ముత్తుకూరు ఏసుక్రీస్తు పుట్టిన రోజు%అబ% పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. నేలటూరులో జిల్లా అధ్యక్షులు జెర్మియా యేసు క్రీస్తు భూమిపై శాంతి సమానత్వం కోసం ప్రతి ఒక్కరు ప్రేమ కలిగి ఉండాలని ఒకరి పట్ల ఒకరు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ముత్తుకూరు అగచాట్లపురం లోని చర్చిలో ఫాదర్ అబ్రహం ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. గాజుల వాగు గిరిజన కాలనీలోని చర్చిలో ఫాదర్ జాన్ మార్క్ ఏసుప్రభువు భూమ్మీద రక్షకుడుగా జన్మించాడని ఆయన తెలిపారు. అలాగే మనలోని అన్ని గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అలాగే కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఒకరికొకరు పిలిపించుకున్నారు.

ముక్కోటికి పకడ్బందీగా ఏర్పాట్లు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందరర్గా రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లుపై మంత్రి నారాయణ ఆధ్వర్యంలో బుధవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరర్గా మంత్రి నారాయణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందరర్గా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఏకాదశి తర్వాత పదిరోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని, ఏకాదశి రోజు 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. 493 మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించవలసిందిగా, దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధికారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల నియంత్రణకు, అలాగే క్రౌడ్ మేనేజ్మెంట్ కు తగినంత పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మహిళా పోలీసులను నియమించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంత ృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవ ృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. భక్తులకు అందుబాటులో దర్శన టికెట్లు:భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం రూ.50/- కాగా, శీఘ్ర దర్శనం రూ.200/-గా నిర?యించినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. తేది.26.12.2025 నుండి 30.12.2025 వరకు రూ.200/- దర్శన టిక్కెట్లు దేవాదాయ శాఖ అధికారిక వెబ్సైట్%ఒఒఒఖజూవఎజూశ్రీవం.శీతీస్ర% లేదా ఏపీ టెంపుల్స్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని, తేది.28.12.2025 నుండి దేవస్థాన టిక్కెట్ కౌంటర్ వద్ద కూడాటిక్కెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ సమీక్షలో జిల్లాదేవాదాయ శాఖ అధికారికోవూరుజనార్దన్ రెడ్డి, నగర కమిషనర్ నందన్ , ఇంచార్జి మేయర్రూ%స్ర%ప్ కుమార్ యాదవ్ , ఆర్డీవో అనూష, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

రైతు బంధు స్వర్గీయ వీరారెడ్డికి ఘన నివాళి మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కడప జిల్లా బద్వేలు నాలుగు రోడ్ల కూడలి సెంటర్లో దివంగత మాజీ మంత్రి స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి 25 వర్ధంతిఘనంగానిర్వహించారు. ఈ సందరర్గా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి మాజీ శాసనసభ్యులు కొండ్రెడ్డి విజయమ్మ, బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి,వారి సతీమణి ఆనం లీలా కైవల్యరెడ్డి తదితర ప్రముఖులు, పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.భారీ గజమాల.. క్రేన్ సహాయంతోవారి విగ్రహానికి ఘన నివాళి అర్పించినాలుగు రోడ్ల కూడలి సెంటర్లో పెద్ద ఎత్తున జోహార్ వీరారెడ్డి అమర్ రహే బిజీవేముల అంటూ వీరారెడ్డి అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఇరిగేషన్ అవినీతిపై విచారణ జరపాలి : కాకాణి

- షట్టర్ పనులు కాంట్రాక్టర్లు బ్లాక్మెయిల్ చేసి డబ్బులు గుంజేందుకు డ్రామాలను వెల్లడించిన: కాకాణి

విశాలాంధ్ర:-మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గం సర్వేపల్లిలో ఇరిగేషన్ పనులలో జరిగిన అవినీతిపై, కూటమి ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే విచారణ జరపాల్సిందేనని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఇటీవల మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉచ్చూరు కమలాకర్ సతీమణి రాధమ్మ పెద్దకర్మకు హాజరైన కాకాణి గురువారం మీడియాతో మాట్లడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాలలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాలలో సాగునీరు, తాగునీటి వసతి, సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్లు లాంటి ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించామని,తన అవినీతి బయటపడుతుందని దొంగే.. దొంగ అన్నట్లుగా సోమిరెడ్డి వ్యవహార శైలి ఉందన్నారు. గ్రామాలలో సోమిరెడ్డి రైతులను అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి తెలిస్తే, గ్రామాలలో రానివ్వకుండా రైతులు తరిమికొడతారన్నారు. మొంథా తుఫానులో దెబ్బతిన్న కాలువల చెరువుల మరమ్మత్తులకు జిల్లాలోని 11 నియోజకవర్గాలకు 97 కోట్లలో సర్వేపల్లి నియోజకవర్గానికి 17 కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు.సర్వేపల్లి నియోజకవర్గంలో 316 ఇరిగేషన్ పనులు ఎక్కడ చేశారో సోమిరెడ్డి రైతులకు చూపాలన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన పనులకు కూటమి ప్రభుత్వంలో వివిధ పద్దులలో సోమిరెడ్డి బిల్లులు చేసుకుంటున్నాడన్నారుపులికొల్లు స్పిల్ వే వద్ద 100 క్యూసెక్కుల డిస్చార్జ్ కెపాసిటీ లేని కాలువను చూపించి, కోట్లు దోచుకోవడానికి సోమిరెడ్డి స్కెచ్ వేశాడనివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల గురించి ఆలోచన చేసి, కాలువ పనులు చేసి, రైతులకు సాఫీగా సాగునీరు అందించామన్నారు. రైతులకు సమృద్ధిగా యూరియా, సాగునీరు అందించడంతో పాటు, గిట్టుబాటు ధర కల్పించి, నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ అందించి ఆదుకున్నామన్నారు.సోమిరెడ్డి మాత్రం రైతుల పేరిట దొంగ బిల్లులు చేసుకుని దోచుకుంటు న్నాడన్నారు.సోమిరెడ్డి ప్రతి గ్రామంలో రైతులను అడ్డుపెట్టుకొని దోచుకున్న తీరును త్వరలోనే బహిర్గతం చేస్తామని అన్నారు.సోమిరెడ్డి చేసిన అవినీతి వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అధికారుల నుండి సేకరిస్తున్నామనిసోమిరెడ్డి అధికారులకు సమాచారం ఇవ్వకుండా తప్పించుకునేందుకు సలహాలు ఇస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని రకాలుగా నష్టపోయారని,గత సీజన్ లో మిగిలిపోయిన విత్తనాలను రైతులకు 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటుఅన్నారు. కాలం చెల్లిన విత్తనాలు చల్లడంతో, మొలకెత్తడం ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఏ పంటకు గిట్టుబాటు ధర కానీ, కనీస మద్దతు ధర అందడం లేదు అనిఅన్నారు.కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలమైందన్నారు. సోమిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజకీయంగా ఎదుర్కోలేక ప్రశ్నించే వారిపై పోలీసులను ఉపయోగించి కేసులు పెట్టిస్తున్నాడన్నారు.

కిస్మస్ వేడుకలలో మంత్రి నారాయణ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : క్రిస్మస్ సందర్భంగాప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరులోని సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రల్ బిషప్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారాయణ ఆయన సతీమణి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బిషప్ ప్రకాశం క్రీస్తు సందేశాన్నివివరించారు.క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును, ఆనందాన్ని తీసుకురావాలని, కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి ఉంటూ, సంతోషంగా గడిపే సమయం అని. పరస్పర గౌరవం, ప్రేమతో నిండిన వాతావరణం ప్రతిఇంటానెలకొనాలని..క్రిస్మస్ అనేది విశ్వ వ్యాప్తమైన పండుగ అని ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అని... ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు..ఈ క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లుఅదేవిధంగా ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరుకున్నట్లు మంత్రి నారాయణ తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

తుమ్మల చంద్రా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆనం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణం నాగేంద్రపురం ఏరియాలో ఇటీవల తుమ్మల చంద్రా రెడ్డి అమ్మ మరణించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె ఏ కారణం చేత మరణించింది అని కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకోని, ఇలాంటి సందర్భంలోనే మనం దృఢ సంకల్పంతో ముందుకు జీవితాన్ని సాగించాలని ఆయన కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కేతా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టౌన్ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు తోట సందీప్, టిడిపి యూనిట్ ఇంచార్జ్ తాటిపర్తి పెంచలయ్య,కౌన్సిలర్లు శివ కోటారెడ్డి, కొప్పోలు రమాదేవి,దాసరి మధు,మున్నా, హయత్ భాష తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-దగదర్తి : మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టింది. గురువారం దగదర్తి ఎస్సై జంపాని కుమార్కు అందిన సమాచారం మేరకు, దగదర్తి మండలం కామినేని వారి పాలెం అటవీ ప్రాంతంలో అక్రమంగా కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసు సిబ్బందితో కలిసి అక్కడ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఒక కోడి మరియు రూ.1,120 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. దగదర్తి మండలంలో కోడి పందాలు, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని, చట్టాన్ని గౌరవించాలని ఆయన సూచించారు.

శతాబ్ది ఉత్సవాలకు

ముస్తాబైన సిపిఐ కార్యాలయం

విశాలాంధ్ర-కందుకూరు : డిసెంబర్ 26 శుక్రవారం సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఉదయం 10 గంటలకి సిపిఐ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ బయలుదేరి పామూరు రోడ్డు లో ఉన్న తిరుమల ఫంక్షన్ హాల్ నందు శతాబ్ది ఉత్సవాల సమావేశం జరుగును ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ రావుల వెంకయ్య, ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. కావున కందుకూరు నియోజకవర్గం పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, సానుభూతిపరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు పిలుపునిచ్చారు.

నేడు రంగా 37వ వర్ధంతి

- ముఖ్య అతిథిగా దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం కుల, మత, ప్రాంతాలకతీతంగా జీవితాంతం పోరాటం చేసిన మహానేత వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వంగవీటి రంగా విగ్రహ కమిటీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు కావలి రైతు బజార్ సెంటర్లో ఉన్న రంగా కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై పుష్పాంజలి ఘటించనున్నారని తెలిపారు. రంగా ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కుల, మత ప్రాంతాలకతీతంగా రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యతతో అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: సంస్కృతి, సాంప్రదాయాల పై నిర్వహించే అవగాహన కార్యక్రమాలను, ఐక్యతతో నిర్వహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక కోటమిట్ట శ్రీ కృష్ణదేవరాయ సెంటర్ శాఖలో హిందూ సమ్మేళన కార్యక్రమం పై, రౌండ్ టేబుల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక సంయోజక్ జయరాం, కీపూడి బాబులు మాట్లాడారు. గతంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం పై సమిష్టి కృషి ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో, ఆ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందూ ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా, కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. నిర్వహించబడే చైతన్య వేదిక, భక్తి, అవగాహన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొనేలా సభ్యులు చూడాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ.శివ, డి.మునీంద్ర, డి. సురేష్, కనగలూరు వెంకటేశ్వర్లు (స్వామి) పాల్గొన్నారు. 0

అటల్ బిహారివాజ్ పేయికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో గురువారం బిజెపి మండల అద్యక్షు లు దూడల,ప్రధాన కార్యదర్శి తిక్క మైనేని అద్వార్యంలో మాజీ ప్రధాన మంత్రి ఆటల్ బిహారి వాజ్ పా యి జన్మదిన సందర్భంగా ఘన నివాళులర్పించిన బిజెపి నాయకు లు కార్యకర్తలు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణ చతు ర్భుజ రహదారుల సృష్టి కర్త,భారత దేశాన్ని అణు దేశంగా తయారు చెసిన మహానుభావుడు స్నేహం కోసం శత్రు దేశానికి బస్సుయాత్ర చెసిన, మూడు సార్లు దేశానికి సేవ చెందిన,దేశ హితం కోసం పనిచెసి న,జనసంఘ్ నుంచి బిజెపి నిర్మా ణం వరకు ఈ దేశం సంస్కృతి కోసం పాటుపడిన అటల్ బిహారి వాజపేయి పుట్టినరోజును సూపరి పాలన దినోత్సవంగా జరుపు కుం టున్నామని రాపూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శుల తిక్కమనేని వెంకటరత్నం నాయు డు తెలిపారు.వీరితో పాటు బిజెపి నాయకులు మనుబోలు శివప్రసాద్, మండల ఉపాధ్య క్షులు కరిపెం సుబ్రహ్మణ్యం, తిరిపతి జనార్దన్, కసుమురు శ్రీనివాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగైనా విపిఆర్ నేత్ర సేవలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు పేద ప్రజల కంటిచూపు మెరుగుపరిచే క్రతువులో విపిఆర్ నేత్ర బస్సు విశేష సేవలు అందిస్తోంది. నవంబర్ 3న ప్రారంభించిన నాటి నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు వరికుంటపాడు మండలంలో 5257, ఉదయగిరి మండలంలో 5006 మందికి విపిఆర్ నేత్ర సేవలు పూర్తికాగా 10263 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇక వరికుంటపాడులో 2845 మందికి, ఉదయగిరిలో 3009 మంది ప్రజలకు కంటి అద్దాలు అందజేశారు. కంటి పరీక్షలు చేసే విషయంలో అత్యంత కచితత్వంతో పరీక్షలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ వారి చూపును మెరుగుపరుస్తున్నారు వీపీర్ నేత్ర సిబ్బంది. ఉదయగిరి మండలంలో మొత్తం 17 పంచాయతీలు ఉండగా 5006 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 3009 మందికి అనగా 60 శాతం మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఇప్పటికే వరికుంటపాడు మండలం పూర్తి కాగా ఉదయగిరి మండలం కూడా పూర్తయింది. సోమవారం నుంచి సీతారామపురం మండలంలో విపిఆర్ నేత్ర సేవలు ప్రారంభంకానున్నాయి. పిఆర్నేత్రసేవలునిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఎక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక నాయకుల నుంచి అలాగే ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుండటం తో సిబ్బంది కూడా అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నారు. నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ చూపును మెరుగుపరిచే విపిఆర్ నేత్రను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. వీపీర్ నేత్ర సేవలు సీతారామపురం మండలంలోకి ప్రవేశించనున్నాయి. మండలంలోని బసినేనిపల్లి పంచాయతీ పడమట రొంపిదొడ్ల, ఎస్ ఆర్ నగర్ లో విపిఆర్ నేత్ర బస్సు ను ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. కావున పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

క్రిస్మస్ వేడుకల్లో కళాకారుల అధ్యక్షుడు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని క్రిస్టియన్ పేట నందుగల చర్చిలో పట్టణ కళాకారుల అధ్యక్షుడు చిన్నబ్బాయి తన కుటుంబంతో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. నేను నా జీవిత రీత్యా నేను ఉంటున్న తెలుగు దేశం పార్టీలోని పెద్దలను,కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ నా దృష్టికి తెచ్చిన సమస్యల మీద వెంటనే స్పందిస్తూ %జవీ% రిలీఫ్ ఫండ్ వంటి కార్యక్రమాల ద్వారా అనేక కుటుంబాలకు సహాయం చేపించాను. ఈ పండుగ సందర్భంగా మా వార్డు కౌన్సిలర్ అయిన సూరా భాస్కర్ రెడ్డి కి దేవుని ఆశీస్సులు ఉండాలని, అలాగే మా ఆరాధ్య దైవం అయిన మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి నిండుసూరేళ్ల ఆయుఆరోగ్యాలు ఉండాలని ఆయన కుటుంబం మీద ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని క్రీస్తు సన్నిధిలో మా కుటుంబం ప్రార్థించుకున్నాము.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా: షేక్ అమీర్ భాష

విశాలాంధ్ర:-మనుబోలు : తిరుపతి జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అఫీషియల్ స్పోక్ పర్సన్గా మనుబోలు మండలం అక్కంపేట మైనార్టీ నేత షేక్ అమీర్ భాష ఎన్నికైనట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు అలంకరించాలని ఆ భగవంతున్ని కోరుకున్న బూత్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి బండేపల్లి నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు

మాట ఇచ్చారు.. అమలుపరిచారు

టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రావు

విశాలాంధ్ర-వరికుంటపాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్లకు క్రిస్మస్ కానుక అందజేస్తానని మాట ఇచ్చిన 48 గంటల్లోనే అమలుపరిచిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని కృష్ణంరాజు పల్లి ఎస్సీ కాలనీలోని చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉండేటువంటి ఎనిమిది మండలాలలోని చర్చలకు స్వీట్లను అందజేశారు అందులో భాగంగా గురువారం వరికుంటపాడు మండలంలోని అన్ని చర్చిలలో స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రిస్మస్ కానుకగా ఒక్కో ఫాస్టర్ కు 5000 చొప్పున 12 నెలలకు 60 వేల రూపాయల నగదును వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 8418 మంది పాస్టర్లకు 50.50 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇది ఒక గొప్ప ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని కొనియాడారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు అరికొండ వెంకటరత్నం, కొనిగిపోగు వెంగయ్య, నాయకులు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు విందు ఏర్పాటు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం నివాసులు వడ్డి. వెంకటేష్ - సంతోషం (లేట్) దంపతుల మనవడు , వృత్తి రీత్యా హైదరాబాద్లో నివాసం ఉంటున్న వారి కుమారుడు కోడలు వడ్డి.చైతన్య సీఈఓ(సీవీకొరేవ్) - సురేఖ దంపతుల కుమారుడు వడ్డి.భవిన్ పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడంతో పాటు పేద విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత వడ్డి.వెకటేష్ ,వడ్డి. విక్రమ్, ప్రవంతి,వసంత, పృథ్వి, స్వాతి మరియు వారి కుటుంబ సభ్యులు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ కార్యాలయంలోని పిల్లల మధ్య మనవడు పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన దాత వడ్డి వెంకటేష్కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. .నేటి దాత వడ్డి వెంకటేష్ తన ఇంట్లో జరిగే శుభకార్యాల సమయంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా గత 6 సంవత్సరాల నుండి పేదలకు అన్నదానం, సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రానికి కుట్టు మిషన్ కూడా అందజేసిన దాతృత్వం చాటుకున్నారని తెలిపారు

అటల్ బిహారి వాజ్ పేయి 101వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు పంచాయతీ బస్టాండ్ నందు భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పెయి గ 101వ జయంతి సందర్భంగా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నందు పేషెంట్లకు రొట్టెలు, అరటి పండ్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పూల ప్రశాంత్ ఉపాధ్యక్షుడు ఆర్. ధనంజయరావ్, ఉపాధ్యక్షుడు చోప్ప వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి అక్కె%శీ%. జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు డబ్బుగుంట అంకయ్య బుధార్పు వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం మాముడూరు రవీంద్రబాబు సిహెచ్ రంగారావు ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ఎం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే లక్ష్యం : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రజలకు సురక్షిత స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు ఎన్టీఆర్ సుజల పథకాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించారని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారుబుధవారం 51 ,52 డివిజన్లో ఎన్టీఆర్ సుజల సురక్షిత స్వచ్ఛమైన తాగునీటి పథకం ద్వారా ఏర్పాటు చేసినటువంటి మూడు వాటర్ ప్లాంట్లను మంత్రి నారాయణ ప్రారంభించారు.రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందుబాటులోకి రావడంతో స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేసి.. జలప్రదాతకు జేజే నినాదాలు చేస్తూ డివిజన్కు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లడుతు స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలని ఎన్టీఆర్ సుజల పథకం 2014 లో సీఎం చంద్రబాబు ప్రారంభించారని..రెండున్నర కోట్లతో పనులు ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు..మా పై కోపంతో ఆ పథకాన్ని గత ప్రభుత్వం ఆపేసిందన్నారు..మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే మంచినీటి పథకాన్ని తిరిగిప్రారంభించామన్నారు...సిటీలో మూడు లక్షల లీటర్ల మినరల్ వాటర్ రోజుకు ఇవ్వాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు..అరవై వాటర్ ప్లాంట్ల పనులు ప్రారంభించామని..ఇప్పటికే 24 ప్లాంట్ లు ప్రారంభించినట్లు చెప్పారు అయితే మరో పది ప్లాంట్ల పనులు పూర్తి కావొచ్చాయని.. మిగిలిన 16 ప్లాంట్ల పనులు జూన్ లోపు పూర్తి చేస్తామన్నారు..ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీరు ఇవ్వాలన్నదే లక్ష్యంగా తీసుకున్నామని తెలిపారు..123 మున్సిపాలిటీల్లో ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు..కుళాయిలకు నదులనుంచే నీటి సరఫరా చేస్తామని..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు..నెల్లూరుకు ముంపు ముప్పు తప్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు..కాలువల ను పునరుద్ధరించి ముంపు ముప్పుని తప్పిస్తామన్నారు..ఏ పేదవాడిని ఇబ్బంది పెట్టమని..దుష్ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని మంత్రి నారాయణ తెలియజేశారు. ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లడుతు పేదలకు శుద్ధమైన నీరందించాలని 2014 లోనే ఎన్టీఆర్ సుజల పథకాన్ని నారాయణ సార్ ప్రారంభించారని..ప్రజల కోసం ప్రారంభించిన పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడుతూ. .వైఎస్సార్సీపీ నిలిపేసిన ప్రజోపకార పనులన్నీ కూటమి ప్రభుత్వం తిరిగిప్రారంభిస్తోందన్నారు ..నారాయణ ఏడాదిన్నరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని, అభివృద్ధికి చిరునామాగా మంత్రి నారాయణ మారారని అన్నారు..పేదల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారనిరూప్ కుమార్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,పబ్లిక్ హెల్త్ ,ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు .

ప్రజాభిప్రాయాన్నే సవాల్ చేస్తున్న చంద్రబాబు : కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు చేసిన ప్రజల పైసీఎం చంద్రబాబు కక్ష పెంచుకున్నాడని, అందుకే ప్రజాభిప్రాయాన్ని కూడా లెక్క చేయకుండా తన కుట్రలకు మరింత పదును పెడుతున్నాడని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలోప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేయడంతో ప్రైవేట్ సంస్థలు ప్రజా వ్యతిరేకతను గుర్తించి ముందుకురావడం లేదని వివరించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గాల్సిందిపోయి మెడికల్ కాలేజీలను దక్కించుకున్న ప్రైవేట్ సంస్థలకు వయొబిలిటీ గ్యాప్ ఫండ్ ఇస్తానని సరికొత్త ఆఫర్లు ప్రకటిస్తూ ప్రజాభిప్రాయం అంటే తనకు లెక్కలేదని సందేశం పంపుతున్నాడని కాకాణి ధ్వజమెత్తాడు. మెడికల్ కాలేజీలప్రైవేటీకరణ ప్రజా వైద్యరంగానికి ఉరి బిగించడమేనని తమ సంతకాల ద్వారా ప్రజలు స్పష్టం చేసినా కమీషన్ల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారడానికిసిద్ధపడిపోయాడని ఆరోపించారు. మాజీ సీఎం వైయస్ జగన్కి మంచి పేరొస్తుందనే భయంతోనే చంద్రబాబుమెడికల్ కాలేజీలను పూర్తి చేయకుండా వదిలేశాడని.. వేతలనాల రూపంలో ప్రైవేటుకి రెండేళ్లలో 1400 కోట్లు చెల్లించే బదులు ఆ డబ్బుతో మెడికల్ కాలేజీలు కట్టొచ్చు కదా అని ప్రశ్నించారు. వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో తన జీవితకాలమంతా హుందాగా రాజకీయాలు చేస్తున్నానని చెప్పిన చంద్రబాబు మాటలపై కాకాణి ఫైర్ అయ్యారు. అధికారంకోసం ఒక్కో ఎన్నికకి ఒక్కో పార్టీతో జట్టు కట్టే చంద్రబాబు.. జీవితమంతా చిల్లర రాజకీయాలే చేశాడని దుయ్యబట్టాడు. సొంతంగా పార్టీ పెట్టి సొంతంగా అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్ గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకి లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న దురహంకార నిర్ణయంపై రాష్ట్ర ప్రజలు భగ్గుమంటున్నారు. వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణని గవర్నర్‌కి నివేదించడం జరిగింది. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రైవేటీకరణ నుంచి వెనక్కి తగ్గకుండా నియంతలా వ్యవహరిస్తున్నాడు. కోటి మందికిపైగా ప్రజలు సంతకాలు చేస్తే తన నిర్ణయం పై పునరాలోచన చేయాలన్న కనీసం జ్ఞానం లేకుండా పోయింది. అది చాలదన్నట్టు తన కుట్రకు మరింత పదును పెడుతున్నాడు. మొదట ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాలను, భూములను ఎకరం వంద రూపాయలకే కట్టబెట్టిన చంద్రబాబు.. ఆ తర్వాత రెండేళ్లపాటు జీతభత్యాలకయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పాడు. కానీ ప్రజల నుంచి వ్యతిరేకతవస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం లేదు. కానీ దీనిపై తన నిర్ణయాన్ని మార్చుకోకుండా నష్టం వస్తే వయొబిలిటీ గ్యాప్ ఫండ్ కింద ఆ నష్టాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందంటూ ప్రజల సొమ్మును ప్రైవేటుకు దోచిపెట్టేలా మరో ప్రజా వ్యతిరేకనిర్ణయం ప్రకటించాడు. ఇదంతా చూస్తుంటే ప్రజల అభీష్టానికే చంద్రబాబు సవాల్ విసురుతున్నట్టుంది. ఓటేసిన ప్రజలు ఏం చెప్పినా నాకు అనవసరం. నేను చేసేది చేసేదే అన్నట్టు.ప్రజలు వద్దంటున్నా ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. కమీషన్ల కోసంఎంతకైనా దిగజారడానికి సిద్ధమన్న సంకేతాలు పంపుతున్నాడు. ప్రైవేటీకరణ వద్దన్న ప్రజలపై కక్ష పెంచుకున్నాడు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వైద్య రంగాన్ని ఉరితీయడమేనని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నా. ఉరి తీయడానికైనా సిద్ధమే అన్నట్టుగా చంద్రబాబు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు. వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే ఈ కుట్ర కుట్ట చేస్తున్నారని కాకాణిఆరోపించారు.చంద్రబాబు రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసినా ఏనాడూ ఒక్క మెడికల్ కాలేజీనైనా నిర్మించాలనే ఆలోచన చేయలేదు. కానీ మాజీ సీఎం వైయస్ జగన్ ఐదేళ్లలోనే 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేయడాన్ని చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడు. మెడికల్ కాలేజీల పెండింగ్ పనులను పూర్తి చేస్తే ఆయనకు మంచి పేరొస్తుందనే భయంతోనే చంద్రబాబు ప్రైవేటీకరిస్తున్నాడు. దాని కోసం ఎన్ని పాపాలు చేయడానికైనా వెనుకాడటం లేదు. అందుకే ప్రజా వైద్యరంగానికి ఉరి తాడు బిగించడానికి కూడా సిద్ధపడ్డాడు. ప్రభుత్వ రంగంలో ఉన్న కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా వచ్చే కమీషన్ల కోసం అడ్డదారులు తొక్కుతున్నాడు. మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని ఆయనకు అర్థమైంది కాబట్టే అధికారంలో ఉన్న కాలంలో వీలైనంత దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడు.అలాంటిచంద్రబాబుని ప్రజలు ఎలా నమ్ముతారు? ఇప్పటికైనా ప్రైవేటీకరణపై చంద్రబాబు ఆత్మపరిశీలనచేసుకోవాలి.ప్రజాభి ప్రాయాన్ని గౌరవించాలని కాకాణి ముఖ్యమంత్రికి సూచించారు.

గోను నరసాయపాళెం ను కోమిటి గుంట పంచాయతీలో కలపండి

విశాలాంధ్ర : రాపూరు : రాపూరు మండల పరిధిలోని వెపినాపిపంచాయతీ లోనిగోను పర్షియా పాలెం ను వేరు పరిచి సైదాపురం మండలోని కోమటి గుంట రాజు పాలెం పంచా యతీ లో కలుపు వలసినదిగా రాపూరు ఎంపిడిఓ కార్యాలయంలో పరిపాలనా అధికారి దశరధరామి రెడ్డికి ఆర్ ఇండియా ఎస్ సి,ఎస్ టీ,బి సి,మరియు యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘ వేంద్ర అద్వార్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మిడి యా తో దేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ కొత్త పంచాయి తీలు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభు త్వం నోటిఫికేషన్ ఇవ్వడం జరి గింది ఆ సమయంలో గోను నర సాయపాలెం నుప్రత్యేకపంచాయతీ చేయడం లేదా ప్రక్కనే ఉన్న కోమటి గుంటలో కలుపుటకు కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగిందని అది ప్రాపర్ ఛానల్‌లో ఎంపీడీవో ద్వారా పం చాయ తీ సెక్రెటరీ కి వెళ్లడం జరి గింది . వెళ్లి న తదుపరి గ్రామ సర్పం చ్ పాప కన్ను రాధిక ద్వారా తీర్మా నం చేయడం జరిగింది . దానికి సంబంధించిన అసలు నకలు ను పంచాయతీ సెక్రటరీశ్రీకాంత్ కి ఇవ్వడం జరిగింది అయితే తదు పరి ఆ కాగితాలను ఇప్పటి వరకు కూడ పై అధికారులకు పంపలేదు పంపకపోగా బాలకృష్ణ మీద శ్రీకాం త్ శ్రీకాంత్ మీద ప్రభాకర్ ప్రభాకర్ కాస్త మళ్లీ శ్రీకాంత్ అని వంతులు పెట్టుకొని దళితులను మోసం చేస్తు న్నారు ఆర్థికపరమైన కారణాలు ఏవో చెబుతున్నారు వారు మాత్రం సర్పంచ్ కి వినయ విధేయతలు చూపిస్తూ సర్పంచ్ చెప్పినట్టుగానే చేశారు తప్ప అయ్యో గోను నర సాయపాలెం అరుంధతీయులు పేదవారు వీళ్ళను ఆ కష్టాల నుండి తప్పించాలి అని ఏ మాత్రం జాలి పడలే దు నోటిఫికేషన్ ఆఖరి తేదీ పూర్త య్యే వరకు కాలయాపన చేసి ఇప్పుడు అడిగితే రకరకాల మాట లు చెబుతూ మభ్యపెడుతున్నారు వీరి పైన తక్షణమే చర్యలు తీసు కోవాలని ఈ ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచ్ ని అరుంధతీ యులు ఒక్కసారి కూడాచూడలేద ని వాళ్ళు అరుంధతి వాడకుఒక్క సారి కూడా రాలేదు మా మౌలిక వసతులు సదుపాయాల గురించి పరిశీలించలేదు కాబట్టి ఇన్ని బాధ లు ఇన్ని కష్టాలు తీరాలి అంటే గోను నరసాయపాలెం ను పంచా యతీ చేయాలి లేదా ప్రక్కనే ఉన్న సైదాపురం మండలం లోని కోమటి గుంటరాజుపాళెం పంచాయతీలో నన్న కలపాలని గ్రామస్తులు విన్న పం చేసుకుంటున్నారని. జిల్లా కలెక్టర్ ఎండిపిఓ చొరవ తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయవ లసిం దిగా గోను నరసయపాలెం గ్రామస్తు లు విన్నవించుకున్నారని తెలిపార. ఈ కార్య క్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర, మరియు ఉపాధ్య క్షులు వేగూరు విజయ్ అంబేద్కర్ యునైటెడ్ ఫోరం కళా మండలి అధ్యక్షులు చనుమూరి క్రాంతి మరి యు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి కొండాపురం వెంకటేశ్వర్లు,గోను నరసాయ పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

విశాలాంధ్ర-కావలి: భారతదేశానికి సుపరిపాలనను అందించి, అసమానమైన దేశ భక్తితో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బీజేపీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్పేయి 1924 గ్వాలియర్ లో జన్మించారు.మూడు పర్యాయాలు భారత ప్రధానిగా పని చేశారు. 1996లో 13 రోజులపాటు మాత్రమే ఆయన ప్రధానిగా పని చేశారు. ఆ తర్వాత 1998-99లో 13 నెలలపాటు ప్రధాన మంత్రిగా వ్యవహరించారు. 1999 నుంచి 2004 వరకు ఐదేళ్లపాటు ఆయన పూర్తికాలంలో ప్రధాని పదవిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాకు కమల, జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగా రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నీగంటి సీనయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్య క్షులు పూనూరు మాధవి రెడ్డి, జిల్లా కోశాధికారి సి వి సి సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ ,సుందరశెట్టి సుజి, కార్య దర్శి శ్రీనిక్ కుమార్ జైన్ ,యువమోర్చా నాయకులు పల్లపోతుల సాయి కృష్ణ, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మేదరమెట్ల మణిదీప్, ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాకేష్ పాల్గొన్నారు.

సర్వేపల్లి లో వందల కోట్ల అవినీతి

- సోమిరెడ్డి చేసిన పనుల పై సీఐ విచారణకు సిద్ధమా

- ఒకే పనికి మూడు బిల్లులు: మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర:-మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గంలో 18 నెలల కూటమి ప్రభుత్వంలో వందల కోట్ల అవినీతి జరిగిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మనుబోలు గ్రామ అధ్యక్షులు ముంగర రవీంద్రరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు ఈ 18 నెలల కాలంలో నీ ప్రభుత్వంలో జరిగిన పనులకు విచారణకు సిద్ధం కాగలవా అని ప్రశ్నించారు. పాత పనులలో ఓకే పనికి మూడు పనులు గా బిల్లులు చేసుకున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గం లో వందల కోట్ల అవినీతి జరిగిందని తాను ముఖ్యమంత్రి కి లెటర్ రాయడం జరిగిందని ఆయన స్పందిస్తారని తాను అనుకోవడం లేదని అన్నారు. గ్రామాల్లో రైతులు ను పిలిచి ఏ గ్రామాల్లో ఎంత దోపిడీ జరిగిందో విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. రైతులకు యూరియా లేదు ,విత్తనాలు లేవు ఇటీవల రైతులకు అందించిన విత్తనాలు పాతవి అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక రైతు పండించే ఏ పంట కైనా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. రైతులను గాలికి వదిలేసారని విమర్శించారు. ఇటీవల బండేపల్లి కాల్వ మీద ఆరోపణలు చేసిన షట్టర్ల పైన విచారణ జరిపించగలవా అంటూ సూటిగా ప్రశ్నించారు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు ప్రపంచంలో లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఎంపీపీ వజ్రమ్మ, దాసరి భాస్కర్ గౌడ్, స్టేట్ వైసిపి సెక్రెటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ముంగర రవీంద్రరెడ్డి, కిషోర్ నాయుడు, యనమల అంకయ్య, గుంజి రమేష్, దయాకర్, కుడుముల వెంకట రమణయ్య ,ప్రభాకర్, తుపాకుల గిరి, నవకోటి, గిద్దండి రమణయ్య, హరినాథ్ రెడ్డి దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఆవులు జగదీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చిలలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు కొండాపురం మండలంలోని ఆదిమూర్తిపురం గానుగపెంట కొండా పురం గ్రామం లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని స్వీట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు, మండల ఆర్గనైజ్ సెక్రటరీ జాగర్లమూడిశ్రీనివాసరావు, అల్లిక మధు, దాసరి అశోక్, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు, సీనియర్ నాయకులు ఐతా నారాయణ, కొల్లా రామకృష్ణ, అయితా వెంకటేష్, గ్రామ %జాజ% సోదర్లు పాల్గొనటం జరిగింది

వాజ్‌పాయ్‌కి ఘన నివాళులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో నందు అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలు బిజెపి ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నున్న సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నున్న సంతోష్ కుమార్ ఆయనను ఉద్దేశించి మాట్లాడుతూ అటల్ బీహారి వాజ్‌పాయ్ ఆశయాలు, సిద్ధాంతాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని విశదీకరించారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, అంతర్జాతీయంగా భారత్ గౌరవం పెంచిన నాయకుడు వాజ్‌పాయ్ గారని కొనియాడారు.అలాగే దేశం మొదట పార్టీ తర్వాత అనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి అని వాజ్‌పాయ్ స్ఫూర్తిదాయకమైన భావజాలాన్ని ప్రతి కార్యకర్త వాళ్ళ జీవితంలో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుత యువత అటల్ జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి నెల్లూరు జిల్లా కార్యదర్శి కరటం పాటి సుధాకర్ అలాగే పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అటల్ బీహారి వాజ్‌పాయ్ కు ఘన నివాళులు అర్పించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర :-మనుబోలు: మనుబోలు మండలం లోని కొమ్మలపూడి జాన్స్ లూథరన్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవాదులు ప్రత్యేక ప్రార్థనలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రెవరెండ్ జెడి సుందర శేఖర్ చే సందేశం అందించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం వందమంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిజె ప్రేమ్ కుమార్ తో పాటు ఎంపీటీసీ గుండాల శిరీషా,గుండాల రమేష్ దంపతులు, గుండాల తేజ, తిరుపాలు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు చర్చిలోని ప్రాంతంలో పాల్గొని ఏసుక్రీస్తు స్మరించారు. లూథరన్ చర్చిలో విద్యుత్ దీపాలు డిస్కో పేపర్ల రంగు కాగితాలతో శోభాయ సమానంగా అలంకరించారు. చిన్నారుల నృత్యాలు అందర్నీ అలరించాయి.

వాజ్ పేయి కి ఘన నివాళి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలు. నెల్లూరు లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఘటిస్తూ వాజ్ పాయ్ ని గుర్తు చేసుకుంటూ వారు చేసిన సంస్కరణలు, అభివృద్ధి వలన మన దేశం అన్ని రంగాల్లో ముందంజ వేసిందని ముఖ్యంగా దేశం మొత్తం మీద జాతీయ రహదారులను నిర్మించడం అట్టడుగు వర్గ ప్రజలకు ఆహారాన్ని పేదలకు పక్కా గృహాలు అందించారని తెలియచేశారు. తదుపరి హరినాధపురం జంక్షన్‌లోగల అటల్ బీహారీ వాజపేయి విగ్రహానికి పూలమాలవేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రక్షకుడు పుట్టిన వేళ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి మున్సిపాలిటీ పరిధిలోని వవ్వేరు బేతెస్థ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో కిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.. ఆ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక సందేశంతో మార్మోగింది.. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అర్ధరాత్రి నుంచే ఆలయంలో ప్రార్థనలు, భక్తి గీతాలను ఆలపిస్తూ సందడి చేసారు.శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది..పాస్టర్ భాస్కర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు.

జగన్‌ను కలిసిన పిఆర్

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల: వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం శాసనమండలి సభ్యులు, జమ్మలమడుగు వైసిపి బాధ్యులు పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి కలిశారు. క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో వైఎస్ జగన్ పులివెందులలో ఉన్న విషయం విధితమే. కాగా రామ సుబ్బారెడ్డి పులివెందుల చేరుకొని జ్వరంతో బాధపడుతున్న జగన్ ను పరామర్శించారు. అలాగే క్రిస్మస్ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఆ సమయంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. ఇది ఇలా ఉండగా జమ్మలమడుగు నియోజకవర్గ క్రైస్తవ సోదరి, సోదరీమణులకు పిఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు దీవెనలు అందరికీ లభిస్తాయని పి ఆర్ ఆకాంక్షించారు.

అన్నదానానికి లక్ష ఎనిమిది వేలు విరాళాలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో భక్తులు ప్రతినిత్యం బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మంగారు గోవింద మాంబ దర్శించుకునేందుకు అధికంగా వచ్చే భక్తులకు కుల మతాలకు అతీతంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో గరాకారమని అందులో భాగంగానే శాశ్వత నిత్యాన్నదానానికి విరాళాలు లక్ష 8 వేల రూపాయలను నెల్లూరు జిల్లా వాస్తవ్యులు గుమ్మినేని రామకృష్ణ వారి ధర్మపత్ని రమాదేవి లు బ్రహ్మంగారి నిత్యానందనానికి తన తండ్రి గుమ్మినేని ముని కృష్ణయ్య వీరి ధర్మపత్నిని కీర్తిశేషులు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారులు నెల్లూరు జిల్లా ఆత్మకూరు వాస్తవులు రామకృష్ణయ్య రామాదేవి దేవస్థానం సిబ్బందికి విరాళాలు అందజేశారు వీరికి ఆలయ మర్యాదలతో ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించి బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులతో అందజేశారు వారికి పూలమాలతో సాలవులతో సత్కరించి బ్రహ్మంగారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమం ఆలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సిపిఐ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర-వేంపల్లి: సిపిఐ వంద వసంతాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ 2026 జనవరి 18 ఖమ్మం లో జరగనున్నాయని, వీటిని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమ కాలం 1925 నుండి సిపిఐ అనేక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను ఉధృతం చేస్తూ మరోవైపు ఆర్థిక అంశాల విషయంలో కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. మోడీ ఎన్డీఏ పరిపాలన కాలంలో ఒక్క కొత్త ప్రభుత్వ రంగ పరిశ్రమ ఏర్పాటు లేదని, ఇప్పటికి 26 ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా అమ్మేశారని దుయ్యబట్టారు. 2026 జనవరి 18న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఖమ్మం కు తరలి వెళ్లేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బత్తల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భూఫేష్ రెడ్డి నియామకంపై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: కడప జిల్లా టిడిపి అధ్యక్షుడిగా భూఫేస్‌రెడ్డి నియామకంపై వేంపల్లి టిడిపి సీనియర్ నేత డాక్టర్ దేశం వెంకటసుబ్బారెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఆ మేరకు భూషేష్‌రెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూషేస్‌రెడ్డి నేతృత్వంలో జిల్లా, నియోజక, మండలాలల్లో టిడిపి కేడర్ మరింత పటిష్టపరచేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన టిడిపి ఎంతో బలంగా పాతుకుపోయిందన్నారు. రాబోవు అన్ని ఎన్నికలలో భూఫేస్‌రెడ్డి ఆధ్వర్యంల టిడిపి తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు.

పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్‌రఫీ



విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా పార్లమెంట్ కార్య నిర్వహక కార్యదర్శిగా షేక్ మహమ్మద్ రఫీ నియమితులయ్యారు. పార్టీకి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు తెలుగుదేశం కేంద్ర కార్యాలయం నుండి పదవులు ప్రకటించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కృషి వల్ల తనకు పదవి ఇచ్చారన్నారు. రఫి నియామకం పట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ,ఐటీ శాఖ మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి, జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డిలకు హృదయ పూర్వక కృత్జతలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానన్నారు.

ఊడవగండ్ల వాసికి వైవియూ డాక్టరేట్

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రామమోహన రెడ్డికి యోగివేమన యూనివర్సిటీ డాక్టరేట్ (పీహెచ్‌డీ) డిగ్రీని ప్రదానం చేసింది. రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సి. గంగిరెడ్డి పర్యవేక్షణలో "డెవలప్మెంట్ ఆఫ్ గ్రీన్ సింథటిక్ మెథడాలజీ అండ్ ఆప్టో-లక్ట్రానిక్ ప్రాపర్టీస్" అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. పర్యావరణ హిత పరిశోధనలపై ఆరు పత్రాలు ప్రతిష్ఠాత్మక జర్నల్లలో ప్రచురించడమూ విశేషం. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆయన విజయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పదవులు శాశ్వతం కాదు.. మనం చేసే పనులే శాశ్వతం" అనే నినాదంతో మైదుకూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.

డి. అగ్రహారంలో అభివృద్ధి పరుగులు:

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలంలోని డి. అగ్రహారం గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు పనులు గురువారం అత్యంత వేగంగా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో స్మశానాల దుస్థితిని చూసి చలించిన పుట్టా సుధాకర్ యాదవ్, అధికారంలోకి రాగానే వాటి రూపురేఖలు మారుస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే క్షేత్రస్థాయిలో పనులను పరుగులు పెట్టిస్తున్నారు.

నేతల పర్యవేక్షణ

ఈ పనులను కడప పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి స్వయంగా పర్యవేక్షించి, పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా నాయకులంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు మాలెపాటి సుబ్బారావు సూచనలతో పనులు వేగంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నియోజకవర్గవ్యాప్తంగా స్మశాన వాటికల ఆధునీకరణ చేపడుతుండటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పుట్టా అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే పుట్టా" అనే నినాదం నేడు నియోజకవర్గంలో మారుమోగుతోందని స్థానికులు కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే చేస్తున్న ఈ కృషిపై సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రామచంద్ర, రామకృష్ణ, ఓబయ్య, గంగన్న మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపం వాజ్‌పేయి

విశాలాంధ్ర-పులివెందుల: భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమని బిజెపి నాయకుడు కేతిరెడ్డి తిరుపాలరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని అమరావతిలో ప్రతిష్టించడం గౌరవప్రదమైన ఘట్టమన్నారు. రాజకీయాల్లో సంయమనం, మాటల్లో మర్యాద, పాలనలో దూరదృష్టి అనే విలువలను ప్రజాజీవితానికి పరిచయం చేసిన నేత వాజ్పేయి అని కీర్తించారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా దేశవ్యాప్తంగా గౌరవం పొందిన అరుదైన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. జాతీయ ఐక్యత, శాంతి, అభివృద్ధి లక్ష్యాలతో ఆయన చేసిన సేవలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, అమరావతిలో ఆయన విగ్రహ ప్రతిష్ట భవిష్యత్ తరాలకు ప్రజాసేవా స్ఫూర్తిని అందించే ప్రేరణగా నిలుస్తుందని వెల్లడించారు. పులివెందుల పట్టణంలో కూడా వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే విషయమై తమ పార్టీ సీనియర్ నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదివరకే ఈ విషయాన్ని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కూడా కడప నగరంలో జరిగిన ఒక సమావేశంలో వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పే విషయమై ప్రస్తావించారన్నారు. కూటమి నేతల అందరము కలిసి వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, వాజ్పేయ్. తరుణ్. అజయ్. టోపిభాషాలు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి ని రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప జిల్లా అన్నమయ్య అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి లు గురువారం నాడు దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో ముక్కా వరలక్ష్మి 108 ప్రదక్షణలు తిరగడం జరిగినది. ఆలయ విశిష్టతను పూజారి వివరించడం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మోడపోతుల రాము,చక్రాల సాయినాథ్, వంశీ,కొట్టే శ్రీహరి, గురువి గారి వాసు ఉప్పు శెట్టి సుధీర్,గంగాధర్, గుండు సురేష్, జయ చంద్రారెడ్డి,అరుణ్ ,సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి:సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేల్: రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, ప్రభుత్వాన్ని కోరారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు పరిపాలన సౌలభ్యం కోసం రాజంపేటను అనుకూలమైన ప్రాంతంగా భావించి 120 సంవత్సరాల క్రితమే సబ్ కలెక్టర్ ఆఫీసును ఏర్పాటు చేశారన్నారు. అక్కడ నుంచి పాలన సాగించారు తర్వాత స్వతంత్రం తరువాత అప్పటి ప్రభుత్వాలు నియోజకవర్గ కేంద్రంగా రాజంపేట ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం తర్వాత రాజంపేట తాలూకాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేవని రాజంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, సమితులుగా కొనసాగి కడప జిల్లా పరిషత్ లో రాజంపేట తాలూకా నుండి ముగ్గురు సమితి ప్రెసిడెంట్లు ప్రాతినిధ్యం,వహించిన ఘనత రాజంపేటకు ఉందన్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్లో బద్వేలు కూడా కొంతకాలం క్రితం వరకు కొనసాగిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రభుత్వం వీటి ని పరిశీలించి పరిపాలన సౌలభ్యం అలాగే అధిక ప్రజానీకం కోరిక మేరకు రాజంపేట ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని రాహుల్ కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర-చిట్వేల్ :మద్యం సేవించి వాహనాలు నడిపితే మూల్యం చెల్లించుకోక తప్పదని చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు జాగ్రత్త పడకపోతే పిల్లల తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కొరడా గోలుస్తామన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన వచ్చినప్పుడే ప్రజల్లో ఉండే అనుమానాలు తొలగిపోతాయన్నారు. చిన్నపిల్లలకు సరదాగా మీరు బైకు ఇచ్చి బయటికి పంపిస్తే ఆ తప్పు తల్లిదండ్రుల పై పడుతుందని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అధిక లోడు వేసుకుని ఆటోలో మించిన ప్యాసింజర్లతో ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మీకు తోచినట్టుగా ఆటో డ్రైవర్లు ఆటో యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను స్కూలుకు తీసుకువచ్చే సమయంలో ఆటోలో ఎంతమంది కూర్చోవాలని అంతవరకే ఉండాలే తప్ప పిల్లలను కుక్కి 20 మందికి పైగా ఎక్కించడం ప్రమాదకరమని ఆటో వారికి హెచ్చరించారు. ఒక ప్రమాదం కుటుంబాలను వేధిస్తుందని గుర్తు చేశారు. పేకాట, పబ్లిక్ ప్రదేశాలలో మద్యం ,సేవించుట ప్రశాంతమైన గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం. గంజాయి, సరఫరా కోడిపందాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై ప్రత్యేక చొరవతో పోలీసులు ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు డేగ కన్నుతో పోలీసులు చూస్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రశాంతమైన పల్లె వాతావరణం ఎలాంటి అలుజడలకు గురికాకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. పాత బస్టాండ్ లో దుకాణదారులు వారి వారి హద్దుల్లో దుకాణాలు ఉంచుకోవాలని ఇష్టం వచ్చినట్లు రోడ్డుపైకి వచ్చి దుకాణాలు పెట్టడం ద్వారా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్వేపల్లిలో ఆర్డీఎస్ఎస్ పనులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి ఈఈ, డీఈ, ఏడీ, ఏఈలతో ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ63 ఫీడర్ల పరిధిలో రూ.108 కోట్లతో పనులు చేపట్టినట్లునిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన చేశారు.11 ఫీడర్ల పరిధిలోపనులుపూర్తయినట్లు, 19 ఫీడర్ల పరిధిలో పనులు ప్రారంభం కాలేదని, మిగిలిన ఫీడర్ల పరిధిలో వివిధ దశల్లో పనులు జరుగుతున్నట్లు అధికారులు ఆయనకు వెల్లడి చారు. అదనపు సిబ్బందిని సమీకరించుకుని నిర్దేశిత సమయంలో పనులన్నీ పూర్తి చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు అవసరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతైనా అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని ,ఇటువంటి పరిస్థితుల్లో ఏసుక్రీస్తు బోధనలు, ఆయన జీవన విధానము ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయని అన్నారు.ఏసుక్రీస్తు బోధించిన బోధనలు సార్వకాలినం, సార్వజనీయం ,సార్వ ప్రాంతీయం అన్నారు . క్షమ, ప్రేమ ,కరుణ, సేవ అనే ఆయన బోధనలు అందరికీ ఆదర్శం ,అనుసరణీయం ,మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథరెడ్డి , ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు ,ఐచర్‌రమణ,నామా వినయ్, బద్రీనాథ్ ,వేమా రాజా, రాఘవయ్య పాల్గొన్నారు.

నిసార్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి సుండుపల్లి రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో మాజీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి శ్రీ వతన్ నిసార్ గారిని ఘనంగా సత్కరించారు. 24 వ తేదీ బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అధికారికంగా వతన్ నిసార్ కి రాజంపేట పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గా ఆదేశాలందాయి, ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు టిడిపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి అలాగే సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో అనేక విశిష్ట సేవలు అందిస్తూ ఒకే పార్టీకి కట్టుబడి నిబద్ధతతో పనిచేసినందుకు ఈ పదవిని ప్రధానం చేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి అబ్బవరం మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు , వీరభద్ర స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల ప్రసాద్ మాసాపేట టిడిపి నాయకులు తరుగు నాగరాజా ఘనంగా సత్కరించారు, ఇందులో భట్టు వీధి టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్, మహమ్మద్ అలీ, యాకూబ్, ఇలియాస్, ఫ్రూట్ మండి అన్వర్ భాష , ఖాదర్ వలీ తదితరులు పాల్గొని పూలమాలలతో సత్కరించారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగన్

విశాలాంధ్ర-పులివెందుల:: స్థానిక సిఎస్ఐ చర్చిలో రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను వైసీపీ అధినేత వైయస్ జగన్ గురువారం ఆవిష్కరించారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవరెండ్, సిఎస్ఐ టౌన్ చర్చి పాస్టర్ థామస్, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ ప్రకాష్ రెడ్డి, దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ, రైట్స్ డైరెక్టర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. కడప జిల్లా పర్యటన నేపథ్యంలో ఆయన ఈ నెల 23వ తేదీన పులివెందులకు విచ్చేశారు. తొలిరోజున నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలుసుకున్నారు. వివిధ అంశాలపై చర్చించారు. బుధవారం వేంపల్లి మండలం ఇడుపులపాయ వెళ్లాల్సి ఉండగా జ్వరం రావడంతో వైద్యుల సలహా మేరకు పర్యటన రద్దు చేసుకున్నారు. ఇక గురువారం ఆయన స్థానిక సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన బెంగళూరు వెళ్లారు.

క్రిస్మస్ వేడుకలలో జగన్

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత వైఎస్ జగన్ పులివెందుల సిఎస్ఐ చర్చిలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. పులివెందులలోని తన నివాసం నుంచి ఆయన నేరుగా సీఎస్ఐ చర్చికి చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ ప్రార్థనలలో జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి భారతి రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బుధవారం జ్వరంతో బాధపడ్డ ఆయన ఇవాళ కోలుకున్నారు. క్రిస్మస్ వేడుకల అనంతరం ఆయన బెంగుళూరు వెళ్లారు.

శిల్పారామంలో క్రిస్మస్ సందడి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో క్రిస్మస్ సందడి కనిపించింది. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో బిఆర్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్‌మాస్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా గంప కింద కోడి,, బావ బంగారం, వర్ష రూపం, బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ, సిరివెన్నెల, రాను బొంబాయికి రాను ,తదితెర పాటలకు చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను రంజింపచేశాయి. క్రిస్మస్ పండుగ సెలవు కావడంతో శిల్పారామం సందర్శకులతో కిక్కిరిసింది. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్టమస్ ప్రేమ కరుణ ఆనందం

పల్లెల్లో పండుగ వాతావరణం
ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టమస్ ప్రేమ కరుణ శాంతి ఆనందం తో కుటుంబ సభ్యులు తో కలిసి పండుగను ఘనంగా నిర్ణయించుకొని కొత్త బట్టలు ధరించి రాత్రి 12 గంటలకు బాల యేసు జన్మించాలని తన పవిత్రమైన శాంతి కరుణ ఆనందం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చర్చిలలో కేక్ కట్ చేసుకుని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు వాడవాడల్లో చర్చిలన్నీ ముస్తాబై విద్యుత్ కాంతులతో వెలుగులు నింపారు మండల కేంద్రంలోనిపరిధిలోని స్థానిక ఆర్.సి.యం చర్చి విద్యుత్ అలంకరణలతో ముస్తాబై విద్యుత్ కాంతులతో వెలిగి పోతున్నాయి విచారణ గురువులు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలతో ఆ గ్రామమంతా మార్మోగాయి కొన్ని గ్రామాలలో గ్రామోత్సవం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా డప్పులతో డీజే లతో గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం క్రైస్తవ సోదరులు ఇల్లను చర్చిగా ఆనందంగా అలంకారణంలో మార్చుకున్నారు క్రిస్టమస్ ఏడాది ఒక్కసారి మాత్రమే వస్తుందని కాబట్టి ప్రేమ శాంతి సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలని క్రిస్టమస్ యొక్క ముఖ్య ఉద్దేశమని పలుకులు పెద్దలు విచారణ గురువులు బోధనలో తెలియజేసి బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజపేయ్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పాతబస్టాండు కూడలి వద్ద గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గరికపాటి రమేష్‌బాబు మాట్లాడుతూ 1924లో మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో మధ్య తరగతి కుటుంబంలో వాజపేయ్ జన్మించారన్నారు. ఆయన తన మాటలతో మంత్రముగ్ధులను చేసేవారన్నారు. దేశాన్ని అభివృద్ధి పదంలోకి పరుగులు తీయించిన మనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన అవకాశవాద రాజకీయాలకు దూరమని తెలిపారు. 1999లో ఒక ఓటు తేడాతో లోక్సభలో ఓడిపోయినా హుందాగా తన పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లి అసాధారణ విజయం సాదించారని తెలిపారు. ఆయనకు భారతరత్న అవార్డు రావడం గర్వకారణమని తెలిపారు. బీజేపీ నాయకులు చిలకా రంగయ్య, కన్నా వెంకటేశ్వరు, గోపాలయ్య, కోనేటి ఆయ్యప్ప, భరత్నాయుడ హరీష్ రెడ్డి, ఉత్తమ్‌సింగ్, డిల్లీ, పిళ్లారి బత్తెనయ్య, మోహన్‌రావు. గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా, పిచ్చాటూరు మండలంలో సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. కీలపూడి పరిధిలో శ్రీ అభయాంజనేయ ఆలయంలో కూరపాటి శంకర్ రెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఆహ్వానించి, అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను శంకర్ రెడ్డికి అందించారు. అనంతరం పిచ్చాటూరు ఆర్టీసీ బస్టాండ్ నందు టిడిపి అధ్యక్షులు ఎమ్. తిరుమలరెడ్డి, సురుటుపల్లి చైర్మన్ డి.పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జై సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కూరపాటి శంకర్ రెడ్డి కి హారతులు, గజమాలతో, టపాకాయల పేలుళ్లతో ఆహ్వానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. పిచ్చాటూరు మండలం టీడీపి అధ్యక్షులు ఎమ్. తిరుమల రెడ్డి మాట్లాడుతూ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వంద మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రాజు, సురేష్ బాబు నాయుడు సురేష్ బాబు నాయుడు, బుజ్జి నాయుడు, సుబ్రహ్మణ్యం, రవి, నందగోపాలు, ఏకాంబరం, ఆరుముగం, నాగేంద్రబాబు, చిన్న రాయల్, సుబ్రహ్మణ్యం, రాజేంద్ర రెడ్డి, సుధాకర్, రామాపురం రవి, రామకృష్ణంరాజు, రమేష్, ముని కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్పేయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గం, వెంకటగిరి పట్టణ అధ్యక్షుడు పాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో, భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు పాల్గొని, అటల్ బిహారీ వాజ్పేయి చేసిన పనులను వివరంగా తెలియజేసి, వారికి ఘన నివాళులు అర్పించారు.

31వ తేదీ లోగా ఆస్తి పన్ను చెల్లించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను చెల్లించాలని పురపాలక కమిషనరు పి.భవానీప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తరువాత చెల్లించే వారు రూ.100కి రూ.2 వంతున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. పురప్రజలు ఇది గమనించి సహకరించాలని ఆయన కోరారు.

అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలో అటల్ బీహార్ వాజ్పేయి జయం తిని పూతలపట్టు మండల బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టారు. టిడిపి నాయకులు గుంటూరు మురళి బిజెపి నాయకులు శంకర్ నాయుడు, భాస్కర్, గోవర్ధన్, బాలాజీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కోట: మండలపరిధిలోని పలు గ్రామాలలో గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోట, విద్యానగర్, తిన్నెలపూడి, చిట్టేడు, రుద్రవరం, అల్లంపాడు, తిమ్మానాయుడు పాలెం, కోటలోని బెరాక, విద్యానగర్ హెూలీప్రేయర్, చెందోడు హెచ్.ఏ.ఎల్.సి తదితర చర్చిలలో క్రీస్తు గీతాలు ఆలపించి పార్దనలు చేశారు. మతగురువులు దైవసందేశాలు అందించారు. విద్యానగర్ లోని హెూలీ ప్రేయర్ చర్చిలో బిషప్ డాక్టర్ ఎం.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు 100 చీరలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ స్వరూప్ డిన్ని తదితరులు పాల్గొన్నారు.

వైయస్ గేటు నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఐరాల: ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు ఐరాల మండలం వై.యస్. గేట్ నందు ఉన్న విశ్వాస ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు.. పాస్టర్ పాల్ రాజ్ ఆధ్వర్యంలో బైబిల్ వాక్య బోధన్ చేశారు.. క్రీస్తు అందరిని కలపడాలని ప్రార్థన నిర్వహించారు.. కార్యక్రమం లో పాస్టర్ లు వి.పాల్, పాస్టర్ అమోస్, పాస్టర్ కుమార్ రెడ్డి, బ్రదర్ రాజేంద్ర, అవార్డ్ సంస్థ డైరెక్టర్ కే.రవి, విశ్వాసులు 200 మంది పాల్గొనారు. కార్యక్రమం లో పాల్గొన విశ్వాసులకు అందరికి టీడీపీ సీనియర్ నాయకులు సోమశేఖర్ నాయుడు, పాల్ రాజ్ సహకారంతో బట్టలు, బెడ్‌షీట్లు పంచి పెట్టారు. వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేశారు.

క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-చిట్టమూరు: క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులందరూ సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో మండలంలోని ఆరూరు ఎంపీటీసీ భార్గవి, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి గిరిబాబు నాయుడు దంపతులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం రాత్రి స్థానిక పెద్ద హరిజనవాడ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాల్లో ఆరూరు దంపతులు పాల్గొన్నారు. గ్రామంలోని పెద్ద హరిజన వాడ కుటుంబాలకు ఇరవై వేలు రూపాయలు విలువైన దుస్తులు, పండ్లను పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 9 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా పెద్ద హరిజనవాడలోని ప్రతి కుటుంబానికి క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం అన్ని కుటుంబాలకు దుస్తులు, పండ్లతో పాటు పదివేల రూపాయల విలువైన డిజిటల్ మైక్ సెట్ ను ప్రార్థనా మందిరానికి అందజేశారు.

వినాయక స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం - 1,00,116/- రూపాయలు, (చెక్కు) దాత - లోకేశ్వరి, కుప్పుస్వామి నాయుడు , తెల్లగుండ్లపల్లి, తవణంపల్లి మండలం వాస్తవ్యులు, 1,00,116/- రూపాయలు, దాత - లక్ష్మీదేవి, పులివెందుల, కడప, వాస్తవ్యులు, శ్రీ స్వామి వారి దేవస్థానం వినాయక సదన్ వసతి సముదాయానికి విరాళం - 9,50,000/- రూపాయలు, (డి.డి) దాత - పూల జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, షణ్ముఖ పౌల్ట్రీ ఫార్మ్ లక్ష్మయ్య కండిగ, చిత్తూరు, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సర్వీస్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో కార్గో సర్వీస్ నిర్వహించుకునుటకు దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ కంట్రోలర్ రవిచంద్ర తెలిపారు. కార్గో సర్వీస్ నిర్వహించడానికి ఆర్టీసీ యాజమాన్యం అవకాశం కల్పించిందని, మండలంలోని ఆసక్తి గలవారు కార్గో సర్వీస్ కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. కార్గో ఆథరైజ్డ్ పార్సెల్ బుకింగ్ ఏజెంట్ కొరకు ఏ.టీ.ఎం కమర్షియల్ తిరుపతి 7331147268 మరియు ఆర్.ఎం.ఐ పురుషోత్తం 9553855667 నెంబర్లను సంప్రదించాలని చెప్పారు.

చిట్టమూరులో ఘనంగా వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్టమూరు: భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను చిట్టమూరులో గురువారం ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 25న వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని భాజపా చిట్టమూరు మండల మాజీ అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ముద్దురెడ్డి వెంకట సుబ్బారెడ్డి, సుంకర రమణయ్య, పేట నరేష్ రెడ్డి, అంజూరు అంకయ్య,పల్లం వెంకటయ్య, ఏంబేటి రమణయ్య, నీలి సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు గౌడ్, బెజవాడ సుందరరామయ్య, పోలుదాసు ముత్యాలయ్య, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు తోట విజయకుమార్, దువ్వూరు భాను వర్ధన్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, సేవలను స్మరించుకున్నారు. కొత్తగుంట నుండి చిట్టమూరు వరకు ర్యాలీగా వెళ్లి ఆసుపత్రిలో రోగులకు, స్థానిక వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.కొన్నిచోట్ల స్వచ్ఛభారత్ చేపట్టి అటల్ జీ పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంకోసం, భారతమాత సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని, సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధిలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన నిస్వార్థ ప్రజా సేవకుడని వాజ్‌పేయిపై ప్రశంసలు గుప్పించారు.

తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా మురళీ రెడ్డి

విశాలాంధ్ర-తడ: తిరుపతి జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న తడ మండలం, గ్రద్దగుంట గ్రామానికి చెందిన కామిరెడ్డి మురళీ రెడ్డికి కీలక బాధ్యతలు వరించాయి. ఆయనను తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ పార్టీ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.మురళీ రెడ్డి పార్టీ పట్ల చూపిస్తున్న నిబద్ధత, సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. తన స్వగ్రామమైన గ్రద్దగుంటతో పాటు మండల వ్యాప్తంగా ఆయనకు మంచి పట్టు ఉండటమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని స్థానికులు కొనియాడుతున్నారు. మురళీ రెడ్డి నియామక వార్త తెలియగానే తడ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రద్దగుంట గ్రామస్థులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలువురు ముఖ్య నాయకులు ఆయనకు ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా అభినందనలు తెలియజేశారు. మురళీ రెడ్డి తన వాక్చాతుర్యంతో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మురళీ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా అభివృద్ధికి మరియు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకంతో గ్రద్దగుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

11వ వార్షిక శ్రీ హనుమాన్ చాలీసా మహా యజ్ఞం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 11వ వార్షిక శ్రీ హనుమాన్ చాలీసా మహా యజ్ఞ భజన గానఅమృతం వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమ నిర్వహ కులు ఉదయ్ కుమార్ శర్మ చెన్నై వారు, చిత్తూరుకు చెందిన జగదీష్, భాస్కరరావు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జ్యోతి వెలిగించిన దేవస్థానం చైర్మన్ శ్రీ మణి నాయుడు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం రెడ్డికి నామినేటెడ్ పదవి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదివి రావడం జరిగినది. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ఇంటి వద్ద సమావేశమై, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ముందు ఉంటుందని, ప్రభుత్వం కార్యకర్తలను విస్మరించదని,ఈ సందర్భంగా తెలియజేశారు. మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ సుబ్రహ్మణ్యం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సి ఎస్ రమేష్ రెడ్డి, జై చంద్ర చారి, గోవిందస్వామి తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పాకాల: క్రిస్మస్ వేడుకలను పాకాల మండలంలో క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి, ఏసుక్రీస్తు జననాన్ని తెలియజేసే బొమ్మల కొలువు లను ఏర్పాటు చేశారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గాదంకి జె.జెడ్.పి.హెచ్ చర్చిలో పాస్టర్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి సి.ఎస్.ఐ పాస్టర్ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గాదంకి జాషువా సీయోను ప్రేయర్ హాల్ చర్చి పాస్టర్ మోహన్ మాట్లాడుతూ ప్రేమ, కరుణ, క్షమాగుణంలో యేసు క్రీస్తు వలే మాదిరిగా జీవించి భావీకరణను వ్యక్తీకరించాలని చెప్పారు. చిన్నపిల్లలు వివిధ వేషధారణలో అలరింపు చేసారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: క్రిస్మస్ సందర్భంగా వెస్ట్ చర్చ్ లో గురువారం జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను క్రిస్టియన్ సోదర, సోదరీమణుల మధ్య ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కట్ చేసి పాస్టర్ జాన్సన్ కు తినిపించారు. క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ను పాస్టర్ జాన్సన్ ఆశీర్వదించారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. క్రిస్టియన్ల అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ చైర్మన్ భూపతి, వైస్ చైర్మన్ విక్టర్ రాజా రావు, కార్యదర్శి వీపీఎస్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, జనసేన కార్పొరేటర్ ఎస్ కే బాబు, నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అనుబంధ ఆలయాలైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, శ్రీ గోదాదేవి, శ్రీ పెరియాళ్ స్వామి, ఆంజనేయస్వామి, శ్రీకృష్ణ స్వామికి తిరుపతి సరోజినీ దేవి రోడ్డులోని ఓ భక్త కుటుంబం గత 27 సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి, ఉగాది పర్వదినాల ను పురస్కరించుకొని పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కాసరం హరీష్, రితిన్ సాయి పట్టు వస్త్రాలు, అభిషేక ద్రవ్యాలు, పుష్ప మాలలు ఆలయ షరాబు పురుషోత్తమ రెడ్డి ,అర్చక స్వాములు మురళీకృష్ణ, బాలాజీలకు అందజేశారు. ఈ వస్త్రాలను శుక్రవారం అభిషేకం అనంతరం అలంకరిం చనున్నారు.

కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: ప్రగతి కృషీవలుడు ప్రజాసమస్యల పరిష్కార ధీరుడు కూరపాటి శంకర్ రెడ్డి సేవలు అభినందనీయం వరదయ్యపాలెంలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ ఆధ్వర్యంలో అన్నదానం నియోజకవర్గ అభివ ృద్ధికి పరితపిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నియోజక వర్గ టీడీపీ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం అని టీడీపీ నేతలు యుగంధర్ రెడ్డి పన్నెం నిర్మల్, పవన్, దశరథయ్య అన్నారు. వరదయ్యపాలెంలో కూరపాటి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేకు కోసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పవన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జయచంద్రనాయుడు, నరసరాజు, చలపతి నాయుడు, నాగరాజు యాదవ్, అయ్యప్పరెడ్డి నాయకులు శ్రీనునాయుడు, సుబ్బు, కృష్ణమూర్తి రామలింగారెడ్డి, హరి నాయుడు, రఘు, సర్పంచ్ ఎల్లా కిషోర్, దాము రాయల్, ఎస్సీ సెల్ కన్వీనర్ రమణయ్య, రుద్ర, మాజీ సర్పంచులు ఆదిశేషు, రవిరెడ్డి పాల్గొన్నారు

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం బడుగు మాకులపల్లి సమీపంలో ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని పోలీసు వారు స్వాధీనపరుచుకున్నారు. రాళ్ళబుదుగురు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైడ్‌లో ఆటోలో వెళుతున్న 111.5 లీ మద్యం స్వాధీనం చేసుకుని దాన్ని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగినది. ఈమద్యం విలువ 60 వేల వరకు ఉంటుందని సబ్‌ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు. అక్రమంగా మద్యం తరలించినట్లయితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమావతమ్మ కూరపాటి శంకర్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు తల్లి పిచ్చాటూరు మండల మాజీ ఎంపీపీ కొణిదెల ప్రేమావతమ్మ వారి మొదటి సంవత్సర పుణ్యతిధికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ ప్రేమావతమ్మ ఆత్మకు శాంతి కలగాలని పార్టీకి సేవ చేసిన వాటిని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్. తిరుమల రెడ్డి, పల్లి కొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు, కేవిబి పురం మండల క్లస్టర్ ఇంచార్జి మునుస్వామి యాదవ్, సుబ్రహ్మణ్యం, త్యాగరాజు, బుజ్జి నాయుడు, ఎస్ సురేష్ బాబు నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె పండుగలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-రేణిగుంట: పల్లె పండుగలో భాగంగా రేణిగుంట మండలం గురవరాజు పల్లి గ్రామంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ 2.0 పథకంలో భాగంగా రూ.6.25 లక్షల అంచనా వ్యయంతో సి.సి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ప్రతి పల్లెకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి చర్చిలోనూ ఫాదర్లచే ప్రార్థనలు చేసి, ప్రభువు యేసును స్మరించుకున్నారు. ఈ సందర్భం గా క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో సంతోషంగా క్రిస్మస్ వేషధారణలో పండుగను జరుపుకుని, ప్రతి ఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు కుల మతాలకతీతంగా తెలుపుకోవడం జరిగినది.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండలంలోని కోటార్వేడు పంచాయతీ, గుండ్ల హరిజనవాడలో పలు అసంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమంలో ఎస్సై తేజస్విని ఎవరికి ఇలాంటి సమాచారం అందిన తెలియజేయాలని, తప్పు ఆలోచనలు ఉంటే నేటితో మానుకోవాలని హెచ్చరించారు. యువత ముఖ్యంగా డ్రగ్స్‌కి మద్యానికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్, హంస బూత్ కన్వీనర్ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయుడు, మాజీ ఎంపీటీసీ గంగాధరం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటో ఎస్సై హసాంఘిక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై తేజస్విని. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్,హంస, బూత్ కన్వీనర్ చంద్రమోహన్, తెదేపా పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయుడు, మాజీ ఎంపిటిసి గంగాధరం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొగిలి దేవస్థానంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లుకు కొటేషన్ల ఆహ్వానం

విశాలాంధ్ర-బంగారుపాలెం: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం, మొగిలి గ్రామంలో వెలసియున్న శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి వివిధ పనుల కోసం లోయస్ట్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో మునిరాజ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుండి 21 వరకు (11 రోజుల పాటు) వైభవంగా జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని ఈ క్రింది పనులకు దరఖాస్తులు కోరుతున్నారు. ఆలయం లోపల, బయట సున్నం మరియు రంగులు వేయుట.ఆలయ విద్యుత్ దీపాల అలంకరణ. పందిరి అలంకరణ. స్వామివారి ఉత్సవమూర్తుల అలంకరణకు పూలమాలల సరఫరా. ఆసక్తి కలిగిన వారు తమ కొటేషన్లను ఈ నెల 31వ తేదీ లోపు దేవస్థాన కార్యాలయంలో సమర్పించాలని ఈవో సూచించారు. పూర్తి వివరాల కోసం ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

సోలార్ ప్లాంట్‌పై అవగాహన

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం కడపల్లి వద్ద సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీవో శ్రీనివాసరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా కడపల్లి కి వెళ్ళిన ఆయన అక్కడివారికి సోలార్ ప్లాంట్ నిర్మించటం వలన కలిగే లాభాలను వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ ప్లాంట్‌ను నిర్మించినట్లయితే చుట్టుపక్కల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సహకారాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా వారిని కోరడం జరిగినది.

కాలూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం సి. మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని కాలూరు గ్రామంలో ఏసుప్రభువు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చ్ పాస్టర్ ఆనంద్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరైన సి.మలవరం గ్రామపంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి తిమ్మారెడ్డి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి భక్తులకు పంచారు.అనంతరం మహిళలకు చీరలు, పిల్లలకు స్టీల్ క్యారీలు, పెద్దలకు దుప్పట్లు పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, క్రిస్మస్ సందేశంగా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారు.

దుర్గ సముద్రంలో ఘనంగా ధనుర్మాస మహెూత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఆధ్యాత్మిక భక్తి భావంతోనే లోక కళ్యాణం సుఖమే జీవితం సాధ్యమని ప్రముఖ నంది అవార్డు గ్రహీత, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చక్రధర్ సిద్ధాంతి, జానపద వృత్తి కళాకారుల సంగం వ్యవస్థాపక అధ్యక్షులు పులిమామిడి యాదగిరి, పూతలపట్టు సీఐ గోపీనాథ్, తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్ లు అన్నారు. ధనుర్మాసనం పురస్కరించుకొని దుర్గ సముద్రం జగనన్న కాలనీ వద్ద గుండాలా గంగమ్మ ఆలయ ధర్మకర్త కామసాని నరసింహారెడ్డి రత్నమ్మ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందరేగా నిర్వహించిన కోలాట మహెూత్సవాలు కోలహలంగా సాగాయి. అన్నమయ్య త్యాగయ్య కనకదాసు అన్నమయ్య త్యాగయ్య కనకదాసు కీర్తనలు, కోలాటాలు భజనలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నాటి పూర్వీకులు మనకు అందించిన భక్తి భావాన్ని భావితరాలకు అందిస్తూ గ్రామ దేవతల పూజలు, ఉత్సవాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జానపద గుత్తి కళాకారుల సంఘం నాయకులు మునీంద్ర, సాఫ్ట్వేర్ ఇంజనీర్ కేశవులు, కోలాటం గురు, అనిల్, వాసు దంపతులు, గాజుల రవి రాయల్, మురగయ్య, ఆర్ సి పురం మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు గుణసుందరి, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి పార్టీనికి పునాది వాజపేయి

విశాలాంధ్ర-దక్కిలి: బిజెపి పార్టీని మొట్టమొదట వాజపేయి గట్టి పునాది వేశారని వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్, ఎస్ఎస్ ఆర్.నాయుడు పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బీహార్ వాజపేయి చేసిన పనులను వివరంగా తెలియజేశారు. అనంతరం చిత్ర పటంకు ఘన నివాళులు అలర్పించారు. దక్కిలి మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు అధ్యక్షులు వివిధ మోక్ష అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.